జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :71 పేజీలు 8 వెల : 5 మంగళవారం18 నవంబర్ 2025






## 19న పుట్టపర్తికి ప్రధాని మోడీ రాక



## తిరుమల పరకామణి కేసులో ఎవరినీ వదిలిపెట్టం

**అమరావతి:** తిరుమల పరకామణి కేసులో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని మంత్రి పార్థసారథి అన్నారు. ఇందులో అసలు దోషులు వైకాపా నేతలే అన్నది స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఫిర్యాదుదారుడు సతీష్÷-ను హత్య చేసి ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. అయితే తిరుమల
చుట్టూ రాజకీయ కుట్రలతో భక్తులు మనస్తాపం చెందారని మంత్రి పార్థసారథి అన్నారు. వైకాపా తీరుపై మంత్రి పార్థసారథి మండిపడ్డారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. 2023లో రూ.100 కోట్ల విలువైన పరకామణి చోరీ జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దర్యాప్తు లేకుండా ఛార్జ్‌షీట్ వేశారని, గతంలో ముద్దాయి రవిని వైకాపా పెద్దలు బయటకు తీసుకొచ్చారని చెప్పారు. స్వామివారి ఆస్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దోపిడీలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.సతీశ్ హత్య కేసులో సీబీఐ విచారణ కోరడం.. వైకాపా ద్వంద్వ వైఖరికి నిదర్శనం. వివేకా కేసులో సీబీఐ అధికారులను బెదిరించి విచారణను అడ్డుకున్నారు.

# పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

### శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభం




తిరుచానూరు: తిరుపతి జిల్లా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలు సోమవారం శాస్త్రోక్తంగా ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన చేశారు. అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్తంభ తిరుమంజనం నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ..ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూలమూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో గజ వాహన సేవ, పంచమి తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, అందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి.వీరబ్రహ్మం, సీవీఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి.శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శ్రీ శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు.

## ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేయాలి: అమరావతి రైతుల ఐకాస



అమరావతి: ఏపీ రాజధానిగా అమరావతిని పార్లమెంట్‌లో చట్టం చేసేలా చూడాలని అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లోనే రాజధాని బిల్లును ప్రవేశపెట్టేలా కృషి చేయాలని చెప్పింది. సోమవారం అమరావతి రాజధాని రైతుల ఐక్య కార్యాచరణ సమితి మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. రాజధాని ప్రాంతంలోని రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రైతుల ఐకాస సభ్యులు కోరారు.గత ప్రభుత్వంలో చేసిన మూడు రాజధానుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆ కేసును త్వరగా ఉపసంహరించుకోవాలి. అలాగే రాజధానిలో ఆర్-5 జోన్ కేసును కూడా ఉపసంహరించుకోవాలి. రాజధాని గ్రామాల్లోని రైతులకు ఇచ్చిన రిటర్న్‌బుల్ ప్లాట్ల సమస్యలను పరిష్కరించాలి. రైతులకు ఇవ్వాల్సిన వార్షిక కౌలు కొంతమందికి జమ కాలేదు.

వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలి.రాజధాని గ్రామాల్లో స్థానిక ఎన్నికలు గత పదేళ్లుగా జరగకపోవడం వల్ల నిధులు రాక.. మౌలిక వసతుల పనులు కుంటుపడ్డాయి.




### బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు

# ఉరిశిక్ష

అల్లర్లలో కాల్పులకు
ఆదేశించారన్న అభియోగం
ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు




## సౌదీ అరేబియాలో

# ఘోర బస్సు ప్రమాదం

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
మృతలంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
మక్కాకు వెళుతుండగా ప్రమాదం

డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ప్రమాద మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం




# గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

వెట్టినుంచి విముక్తితో పాటు ఉద్యోగ భద్రత
సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా బిల్లు
చర్చించి ఆమోదించిన తెలంగాణ కేబినేట్

గిగ్ కార్మికుల జీతాల చెల్లింపులో ఆలస్యం, మోసాలు, అకారణంగా అకౌంట్లు సస్పెండ్? చేయడం.. లాంటి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారులను నియమిస్తారు.




## సింగరేణి ఉద్యోగుల కోసం

# పోరాటం

డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
డిసెంబర్ 13న సిఎండి కార్యాలయ ముట్టడి
ఖమ్మం జాగృతి బాటలో కవిత వెల్లడి




## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు

# తీరని నష్టం

రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జన్నారు
కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీ పెద్దలు

## పదిమంది ఎమ్మెల్యేల

# అనర్హతపై విచారణ

స్పీకర్ తీరును తప్పపట్టిన సుప్రీం

నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం




# బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

### మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా

జూబ్లీహిల్ ఓటమితో కుంగిపోయేది లేదు

కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ ఈటెల రాజేందర్



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం



ఖమ్మం: డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కోట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికుల కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలని కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు పెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలని కవిత సూచించారు.

## పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

న్యూఢిల్లీ:- తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది.

అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

## గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

హైదరాబాద్: తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ

భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు-2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా (మొబిలిటీ), డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి-12 గంటల చొప్పున వర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది. తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది.

అగ్రిగేటర్లకు చెల్లించే సొమ్ములో 1-2 శాతం వాటాను గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లించనున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరఫున సీఎస్‌ఆర్ ఫండ్స్, విరాళాలు, గ్రాంట్లను ఈ నిధికి అందజేస్తుంది. ప్లాట్‌ఫామ్‌ల చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అనేది పర్యవేక్షించేందుకు రియల్-టైమ్ 'వెల్ఫేర్ ఫండ్ ఫీ వెరిఫికేషన్ సిస్టమ్ అందుబాటులోకి తేనున్నారు. స్విగ్గీ, జొమాటో, జెప్టో, ఉబర్, ఓలా వంటి ప్లాట్ ఫామ్‌లు, కార్మికుల మధ్య తలెత్తే వివాదాలను ఇన్‌టైంలో పరిష్కరించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక గ్రీవెన్స్ రిడ్రెసల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముసాయిదాలో పొందుపరిచింది. ఇందులో భాగంగా గిగ్ కార్మికుల జీతాల చెల్లింపులో ఆలస్యం, మోసాలు, అకారణంగా అకౌంట్లు సస్పెండ్? చేయడం.. లాంటి సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ రిడ్రెసల్ అధికారులను నియమిస్తారు. 100 మందికి పైగా కార్మికులు ఉండే ప్రతి పెద్ద ఎ÷-లాట్‌ఫామ్‌లో 'అంతర్గత వివాద పరిష్కార కమిటీ'ని తప్పనిసరిగా ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. ఈ కమిటీల ద్వారా పరిష్కారం లభించకపోతే, పైస్థాయిలో అప్పీలేట్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుంది. ఇందుకోసం బిల్లులో ప్రత్యేక నిబంధనలు పొందుపరిచారు. కార్మికులు లేదా ఎ÷-లాట్‌ఫామ్‌లు గ్రీవెన్స్ అధికారులు ఇచ్చిన నిర్ణయంపై సంతృప్తిచెందకపోతే వారు అప్పీలేట్ అథారిటీని ఆశ్రయించే అవకాశం ఉంది. ఈ అథారిటీ స్వతంత్రంగా విచారణ జరిపి తుది నిర్ణయం తీసుకోనుంది. తద్వారా కార్మికులకు న్యాయపరమైన భరోసా దక్కుతుంది. చట్టం అమల్లోకి వస్తే ఆయా ప్లాట్‌ఫామ్‌లు ఇకపై ఉద్యోగులను అకారణంగా తొలగించలేవు. ఎవరైనా ఉద్యోగిని తొలగించాలంటే కనీసం ఏడు రోజుల ముందు నోటీసు ఇవ్వడం తప్పనిసరి.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఉరిశిక్ష

### అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం

### ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు



ఢాకా: ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు.

ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షలు విధించిందని, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసిందని, భద్రతా శక్తుల అధికారాలను పెంచిందనే ఆరోపణలు వచ్చాయి. 2024లో స్వాతంత్య పోరాట వీరుల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనలు చివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాలనను అంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్యల వల్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా

చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదలకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవల ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీలకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాలయం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాలకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే కూతురు ఉన్నారు. 1975 ఆగస్టులో జరిగిన సైనిక తిరుగుబాటు హసీనా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ ఘర్షణల్లో ఆమె తండ్రి, తల్లి, ముగ్గురు సోదరులు ఇంకా కుటుంబ సభ్యులు హత్యకు గురయ్యారు. ఆ సమయంలో విదేశాల్లో ఉండటం వల్ల హసీనా, ఆమె చిన్న చెల్లెలు రెహానా మాత్రమే బతికి బయటపడ్డారు. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ఆమెకు ఆశ్రయం ఇచ్చారు. ఆరు సంవత్సరాల తర్వాత 1981 మేలో బంగ్లాదేశ్‌కు హసీనా తిరిగొచ్చారు. దేశానికి రాకముందే ఆమెను అవామీ లీగ్ పార్టీ తమ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దేశానికి తిరిగి వచ్చే సరికే హసీనా ప్రధాన ప్రత్యర్థి ఖలీదా జియా ఆమె కోసం వేచి చూస్తున్నారు. హత్యకు గురైన అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ భార్యే ఈ ఖలీదా. వీరిద్దరే తమదైన సిద్ధాంతాలు, పోరాటాలతో మూడు దశాబ్దాల పాటు బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రను రచించారు. హసీనా మొదటిసారి 1996లో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2001లో అధికారం కోల్పోయారు. 2008లో భారీ విజయం సాధించి సుదీర్ఘ పాలన మొదలుపెట్టారు. 2014, 2018 ఎన్నికల్లోనూ అవామీ లీగ్ పార్టీయే గెలిచింది. దీంతో ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన మహిళా నేతల్లో ఒకరిగా చరిత్ర సృష్టించారు. ఆమె పాలనలో బంగ్లాదేశ్ చాలా వేగంగా ఆర్థిక వృద్ధిని సాధించింది. పద్మా వంతెన వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు పూర్తయ్యాయి. పేదరిక నిర్మూలనలో దేశం పురోగమించింది. బంగ్లాదేశ్ ప్రపంచ వస్త్ర పరిశ్రమకు కేంద్రంగా మారింది. ఈ ప్రశంసలతో పాటే విమర్శలు కూడా ఎదుర్కొన్నారు.

# ఐ బొమ్మ రవితో

## సినీ పరిశ్రమకు తీరని నష్టం

హైదరాబాద్: పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్మంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు. ఒక సైట్‌ను బ్లాక్ చేస్తే.. మరో సైట్‌ను డెవలప్ చేస్తాడని వెల్లడించారు. రవి సైట్ ఓపెన్ చేయగానే బెట్టింగ్ యాప్స్ అట్రాక్ట్ చేస్తాయని, బెట్టింగ్ యాప్స్‌తో జనం వేల కోట్లు నష్టపోయారని వ్యాఖ్యానించారు. కస్టడీకి ఇస్తే ఐ బొమ్మ రవి నుంచి పూర్తి వివరాలు రాబడుతామని, ఆయన నెట్‌వర్క్‌లో ఉన్న మిగతా వారిని కూడా అరెస్ట్ చేస్తామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సోమవారం హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్‌తో సినీ పెద్దలు భేటీ అయ్యారు. అగ్ర కథానాయకులు చిరంజీవి, నాగార్జునలతో పాటు దర్శకుడు రాజమౌళి, నిర్మాత దిల్‌రాజు, దగ్గుబాటి సురేశ్ ఈ భేటీలో పాల్గొన్నారు. ఇటీవల పైరసీ వెబ్‌సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సినీపెద్దలు సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. పైరసీతో సినీ రంగానికి చాలా నష్టం జరిగిందని తెలిపారు. దీన్ని కట్టడి చేయడంలో భాగంగా ఐబొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడిపై ఐటీ యాక్ట్, కాపీ రైట్ యాక్ట్ కింద మరో 4 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. పైరసీకి సంబంధించి అంతకు ముందు ప్రశాంత్, శివరాజ్‌ను కూడా అరెస్టు చేశాం. ఇమ్మడి రవి సమాజానికి చాలా నష్టం చేకూర్చాడు. పైరసీ ద్వారా నష్టం చేయడమే కాకుండా బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్నాడు.

దీంతో చాలా మంది చనిపోయారు. ఒక వెబ్‌సైట్‌ను బ్లాక్ చేస్తే కొత్త సైట్‌ను తయారు చేశాడు. ఇలా65 మిర్రర్ వెబ్‌సైట్లు నిర్వహించాడు. 21 వేల సినిమాలు అతడి హార్డ్ డిస్క్‌లో ఉన్నాయి.

# సౌదీ అరేబియాలో ఘోర బస్సు ప్రమాదం



హైదరాబాద్: సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సౌదీ అరేబియాలో సోమవారం తెల్లవారుజామున ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటుచేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచి జెద్దాకు బయలుదేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు

భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెద్దా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి

ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

హైదరాబాద్:ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమే అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా.. అధికారం ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎంలను ఏదో చేశారని అంటున్నారు. మరి జూబ్లీహిల్స్ ఎన్నికలో ఈవీఎం మేనేజ్ చేశారా?, దొంగ ఓట్లు నమోదు చేయించారా?. తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు, మరి అక్కడ కూడా అలానే చేశారా?. మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా?. ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి, ఇలాంటి ఆరోపణలు కాదు. బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు. అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి గారినో, ఇంకొకరినో బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేదన్నారు. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందల మంది నాయకుల భవిష్యత్తు కోసం మాట్లాడుతున్నా.. సీఎం, మంత్రులు, కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని ఎంపీ ఈటల చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. బీజేపీ కార్యకర్తల్లారా.. జూబ్లీహిల్స్ ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దని, భవిష్యత్తు మనదే అని అన్నారు. తెలంగాణలో డివిజన్ పాలిటిక్స్‌తో అధికారం లోకి రాలేమని.. కులం, మతం పునాది మీద రాజకీయాలు శాశ్వతంగా నడవవన్నారు. 'నారాయణఖేడ్, పాలేరు హుజూర్నగర్, నాగార్జున సాగర్, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ అన్నిటిలో అధికార పార్టీ గెలిచింది. కేసీఆర్ అహంకారం అణచడానికి దుబ్బాకలో బీజేపీని గెలిపించారు. అన్యాయానికి న్యాయానికి.. ఆత్మగౌరవానికి అహంకారానికి.. ధర్మానికి అధర్మానికి జరిగిన హుజురాబాద్ ఎన్నికల్లో ధర్మం గెలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ ఆ ఎన్నిక కోసం ఎదురుచూశారు. స్వయంగా కేసీఆర్ వచ్చి దళితబంధు ప్రకటించినా గెలవలేకపోయారు. తెలంగాణ వచ్చిన తరువాత 9 ఉప ఎన్నికలు జరిగితే.. 7 సార్లు అధికార పార్టీనే గెలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన రెండు ఎన్నికల్లో గెలిచింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అధికార పార్టీ అనేక ప్రలోభాలు పెట్టి మరీ గెలిచారు. కేసీఆర్ ఎన్ని చేశారో వీరు కూడా అవే చేశారు. కాంగ్రెస్ పార్టీకి హుజురాబాద్ లో వచ్చిన ఓట్లు 3016. దుబ్బాకలో, మునుగోడు డిపాజిట్ కోల్పోయింది. మరి డిపాజిటు కోల్పోయిన పార్టీ మొన్న ఎలా అధికారంలోకి వచ్చింది. ఒక్క బై ఎలక్షన్ ఓడిపోగానే బీజేపీ పని అయిపోతుందా?. రాజకీయ పరిజ్ఞానం ఉన్న వారు ఎవరూ అలా మాట్లాడరు' అని ఎంపీ ఈటల అన్నారు. 'బీహార్ ఎన్నికలు ఒక ప్రభంజనం. ఒళ్ళు వంచి పని చేస్తే విజయం మనదే. కార్యకర్తలు, నాయకులు సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు చూసి బాధపడకండి. భవిష్యత్తు మనదే. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం అందరం బాధ్యత తీసుకుంటున్నాం.ప్రజలకు సేవ చేయడం వల్లనే దేశ వ్యాప్తంగా బీజేపీకి ప్రజలు ఓట్లు వేస్తున్నారు.

# సైబర్ నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు

### సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులపై అప్రమత్తం

### డిజిటల్ అరెస్ట్‌లను నివారించేందుకు చైతన్యం

### ప్రజల్లోకి విస్తృతంగా సైబర్ సురక్ష స్లోగన్

### విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు

విజయవాడ: సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నేరాలను నివారించేందుకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. సైబర్ సురక్ష అనే స్లోగన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి.. సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తామని ఆయన సోమవారం విజయవాడలో ప్రకటించారు. పోలీసుల పరంగా తీసుకునే చర్యల వల్ల నేరగాళ్లు తప్పించుకో కూడదని పేర్కొన్నారు. జీరో టోలరెన్స్ టూ క్రైం, సైబర్ క్రైం అని సీఎం చంద్రబాబు చెబుతుంటారని.. ఎటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అరెస్టులు జరగకూడదని పేర్కొన్నారు. నెల రోజుల పాటుసైబర్ సురక్షా అనే కార్యక్రమం తీసుకుని.. దానిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 226 బ్యాంకులలో అవగాహన తీసుకు వచ్చేందుకు 226 టీంలు, బ్యాంకు ఉద్యోగులతో కలిసి.. ఖాతాదారుల్లో మార్పు తీసుకు వస్తామన్నారు. ఉన్నతస్థాయిలో దీనిపై సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఒక చిన్న అప్లికేషన్ కూడా రూపొందించామని.. దీనిని చదివితే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని చెప్పారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చే విధంగా సైబర్ సురక్షా పేరుతో నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారి కదలికలపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు. చైన్ స్నాచర్స్, బైక్ దొంగలు, గంజాయికి బానిసలుగా మారి చోరీ

చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ తరహా చోరీలను అరికడుతున్నామని తెలిపారు. తాము తీసుకున్న చర్యల వల్ల నలభై శాతం నేరాలు తగ్గాయని వివరించారు. ఎప్పుడూ లేని విధంగా 80 శాతం రికవరీతో విజయవాడ పోలీసులు ముందున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలను గత ఏడాది కంటే ఈ ఏడాది 92 మందికి తగ్గించగలిగామన్నారు. వీటిపై సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ చురుగ్గా పని చేసేలా చేస్తున్నామని వివరించారు. దాతల సహకారంతో ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పది వేల సీసీ కెమెరాలు.. డాష్ బోర్డులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సైబర్ క్రైమ్ నేడు పెను సవాల్‌గా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లితేనే.. ఈ తరహా నేరాలను నిరోధించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. సైబర్ సిటిజన్ అమల్లోకి తీసుకు వచ్చామని.. భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని విజయవాడ నగర సీపీ రాజశేఖర్ బాబు ఆశా భావం వ్యక్తం చేశారు. ÷-యాంకర్స్‌తో పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరగాళ్లు కరెంట్ అకౌంట్లు ఏర్పాటు చేసి.. ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. సేవింగ్స్ నుంచి కరెంట్ అకౌంట్‌గా మార్చే ప్రతి ఖాతాను తప్పకుండా పరిశీలించాలని సూచించినట్లు తెలిపారు. ఈ సైబర్ నేరాలపై అవగాహన కోసం ఫామ్ ప్లేట్లు సైతం ముద్రించి.. వారితో చదివించడం ద్వారా అవగాహనకు తీసుకువస్తున్నామన్నారు. అక్కడక్కడా కొంతమంది బ్యాంక్ సిబ్బంది నిర్లక్ష్యంతో నేరాలు జరుగు తున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ అరెస్టులు చాలా వరకు నిరోధించగలిగామని ఎన్టీఆర్ జిల్లా పోలీసులుగా తాము గర్వంగా చెబుతున్నామన్నారు. సైబర్ ఫ్రాస్టర్స్‌ను కచ్చితంగా కట్టడి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నగర సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు. ఇన్వెస్టిమెంట్ మోసాలు కూడా బాగా పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు ఆసక్తికరంగా చేసే ప్రకటనలు నమ్మి రూ. లక్షల్లో నగదు పోగొట్టుకున్నారని వివరించారు. ఈ ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ నివారణ కోసం పెద్ద యుద్ధమే చేయాల్సి ఉంటుందన్నారు.

వీటిని నివారించేందుకు

ఎలా ముందుకు సాగాలనే దానిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ప్రాపర్టీ క్రైం నిరోధించడంలో పై చేయి సాధించినా.. వైట్ కాలర్ క్రైం, సైబర్ క్రైంలను నిరోధించాల్సి ఉందని పేర్కొన్నారు. అందులో పోలీస్ సిబ్బందికి అన్ని విధాలా శిక్షణ ఇస్తున్నామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**రాయచోటి, నవంబర్ 17: (ఉదయం ప్రతినిధి)**



ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి సూచించారు సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి లోని తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ప్రజలసమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి గారిని ఘనంగా సన్మానించారు.పట్టణంలోనే కలెక్టర్ సభా ప్రాంగణంలో రైతు సంఘం నాయకులు మరియు మామిడిపండ్ల పరిశ్రమ యజమానులతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మరియు ఎంపీ దుగ్గమల్ల ప్రసాద్ రావు గారు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ గారితో కలిసి చర్చలలో పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మామిడి పండ్ల రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు..అలాగే మామిడి కాయలు పరిశ్రమలకు తెచ్చే రైతుల కోసం పరిశ్రమలలో రోడ్లు వీధిలైట్లు మరియు కనీస వసతులు కల్పించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు...ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి మండిపల్లి జిల్లా కలెక్టర్,ఎస్పీ పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో జిల్లాలోని మామిడి రైతు సంఘం నాయకులు మరియు పరిశ్రమల యజమానులు పాల్గొని, రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామని హామీ ఇచ్చారు..హిందూ ధర్మంలో అయ్యప్ప మాల కు ఒక ప్రత్యేక స్థానం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, హరితమ్మ దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, ఈవో డివి రమణా రెడ్డి లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులు దర్శించుకుని పూజలు చేసి అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి భక్తులందరికీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి దంపతులు అన్నదానం (బిక్ష) కార్యక్రమం ఏర్పాటు చేశారు. హిందూ ధర్మంలో అయ్యప్ప మాల కు ఒక ప్రత్యేక స్థానం ఉందని, చెడును మనలోనించి పారతోలేందుకు కఠినమైన మాల ధారణ ధరించి దీక్ష చేయడం గొప్ప విషయమన్నారు. మణికంఠ స్వామి దీక్ష ధరించిన వారు స్వామివారి దర్శనము అనంతరం తిరుగు ప్రయాణంలో తగు జాగ్రత్తలు తీసుకొని క్షేమంగా ఇండ్లకు చేరుకోవాలని ఆయన అయ్యప్ప స్వాములకు సూచించారు.భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా గౌరవనీయులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మరియు వారి సతీమణి శ్రీమతి మండిపల్లి హరితమ్మ గారిని ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీ డివి రమణారెడ్డి స్వాగతం పలికినారు. తదనానంతరము స్వామివారికి, అమ్మవారికి జమ్మి వృక్షానికి దేవస్థానం అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉన్నారు. వారికి దేవస్థానం అర్చక స్వాములు, ఆలయ కార్యనిర్వాహణాధికారి డివి రమణారెడ్డి స్వామి వారి పట్టు వస్త్రాలతో సన్మానించి అర్చక స్వాములు వేదమంత్రాలు ఉచ్చరణతో వారి కుటుంబ సభ్యులందరికీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ఉండాలని అర్చక స్వాములు దీవించి ఉన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మరియు కార్యనిర్వాహణాధికారి డి వి రమణారెడ్డి తెలియజేశారు.పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో తుమ్మల కృష్ణప్ప నాయుడు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకలలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు మరియు పట్టణంలోనే పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య మరియు ఐక్యతకు మార్గదర్శకుడు,

**కర్నూలునవంబర్ 17: (ఉదయం ప్రతినిధి)**




భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారికి హృదయపూర్వక నివాళిగా, ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, శ్రీ చక్ర హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో ప్రజలకు పూర్తిగా ఉచితంగా స్కాన్లు, ఎక్స్-రేలు, కంటి పరీక్షలు మరియు వేల రూపాయల విలువైన 2%ఐ% ఎకో వంటి వైద్య సేవలు అందించబడ్డాయి. ఈ కార్యక్రమం మైనారిటీ కార్యాలయం పక్కన, కలెక్టరేట్ కాంప్లెక్స్, కర్నూలులో ఏర్పాటు చేయబడింది. మొత్తం 263 మంది ఈ వైద్య శిబిరం ద్వారా ప్రయోజనం పొందారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని గౌరవనీయ జిల్లా కలెక్టర్ గారు ఉద్ఘాటించారు.ఈ ఉచిత వైద్య పరీక్ష శిబిరం లో ప్రముఖ డాక్టర్లైన %Dr Vijay Kumar Reddy (MS Ortho), Dr. Mohammed Ali (Cardiologist), Dr. Pradeep Kumar, Dr. Pratima MS OBG (Gynecologist), Mario% మరియు జూనియర్ డాక్టర్లు, టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.గౌరవ జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్ విడుదల చేయబడింది. ఈ ప్యాకేజ్ నవంబర్ 18 నుండి డిసెంబర్ 18 వరకు అమల్లో ఉంటుందని శ్రీ చక్ర హాస్పిటల్ సీఈఓ తెలిపారు.ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్‌లో భాగంగా:ప్రముఖ గైనకాలజిస్ట్ డా. ప్రథిమ గారి నుండి ఉచిత కన్సల్టేషన్మహిళల కోసం ఉచిత అల్ట్రాసౌండ్ స్కానింగ్ప్రముఖ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డా. విజయ్ కుమార్ రెడ్డి గారి నుండి ఉచిత %TKR% స్క్రీనింగ్ఉచిత ఎక్స్-రేలుకలెక్టర్ ఆవరణంలో పనిచేసే ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్‌ను శ్రీ చక్ర హాస్పిటల్, కర్నూలులో వినియోగించుకోవాలని మనవి.ఈ ప్రజాసేవ కార్యక్రమానికి అనుమతి ఇచ్చి క్యాంపుకు హాజరైనందుకు జిల్లా కలెక్టర్ గారికి,

జాయింట్ కలెక్టర్ గారికి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు.జయప్రదం చేసినందుకు ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ షేక్ మొహమ్మద్ రియాజ్ భాష, కౌన్సిల్ సభ్యులందరికీ, శ్రీ చక్ర హాస్పిటల్ %CEO% గారికి, వైద్యులకు, హాస్పిటల్ సిబ్బందికి, టెక్నీషియన్లకు అలాగే నదీమ్ (చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్) మరియు షేక్ అమీర్ బాష, (మార్కెటింగ్ మేనేజర్) గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు షఫీ అహ్మద్, జాకీర్ హుస్సేన్, సయ్యద్ జమీలుద్దీన్, ఏజాజ్ బాషా, గౌస్ మొహిద్దిన్, సైఫుల్లో బేగ్, ఆసిఫ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు కల్పిస్తాం

**187 టిడ్కో ఇళ్ల పంపిణీలో మంత్రి టీజీ భరత్**

**టిడ్కో గృహాల పూర్తికి రూ.18 కోట్లు విడుదల**

**10 వేల ఇళ్ల పనులు మార్చి 31 నాటికి పూర్తి చేస్తాం**

**అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తాం**

**పరిశ్రమలతో యువతకు ఉద్యోగావకాశాలు**



**కర్నూలునవంబర్ 17: (ఉదయం ప్రతినిధి)**

ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు ఇస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ పేర్కొన్నారు. సోమవారం జగన్నాథగట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీలో నిర్మాణాలు పూర్తైన టిడ్కో గృహాలను మంత్రి, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పంపిణీ చేశారు. ముందుగా నూతన గృహాలను ప్రారంభించి లబ్దిదారులను శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2,61,040 టిడ్కో గృహాలు ఉండగా, వాటిలో 1.40 లక్షల గృహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇందులో కర్నూలులోనే 10 వేల ఇళ్లు ఉండటం, మిగిలిన వాటి పూర్తి కోసం రూ.18 కోట్లు మంజూరు కావడం మన ప్రాంతానికి ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత అని చెప్పారు. 976 ఇళ్లలో తొలుత 187 ఇళ్లను ఇస్తున్నామని, మొత్తం 40 వేల మంది ఇక్కడ నివాసాలు ఏర్పడితే ఈ ప్రాంతం చిన్న పట్టణంలా మారుతోందనీ వివరించారు. నివాసాలు అధికంగా ఉండడమే సౌకర్యాల వేగవంతమైన అందుబాటుకు దోహదం అవుతుందని, పోలీస్ ఔట్‌పోస్ట్, యూ-టర్న్ పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మొదట ఎంతోకొంత ప్రారంభిద్దామని అనుకొని రూ.1 కోటి అవసరం అవుతాయని భావించామని, మంత్రి నారాయణతో మాట్లాడగా ఏకంగా రూ.6 కోట్లు మంజూరు చేస్తామని చెప్పి, అనంతరం అవసరాన్ని బట్టి రూ.18 కోట్లు ఏకంగా మంత్రి నారాయణ మంజూరు చేయించారని తెలిపారు. కాంట్రాక్టర్లు ఆలస్యం చేయకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. సమీపంలోనే పరిశ్రమలు రావడంతో స్థానికులకు ఉద్యోగావకాశాలు పెరగనున్నాయని అన్నారు. కొందరు ప్రజల్లో తప్పుడు దావాలు పుట్టించడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోరాదని సూచించారు. . మన ప్రాంతం వెనకబడి ఉండటంతో పరిశ్రమలను తెచ్చేందుకు పరిపాలన శ్రద్ధగా పనిచేస్తోందని, బుధవారపేట షాపుల సమస్యను కూడా సామరస్యంగా పరిష్కరించామని తెలిపారు. ఔట్‌పోస్ట్, అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్ ఏర్పాటు చేస్తూ, ఇళ్లు పొందిన ప్రతి ఒక్కరూ ఇక్కడే నివసించేందుకు వసతులను కల్పిస్తున్నామని చెప్పారు.

ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. 2017లో చంద్రబాబు టిడ్కో గృహాలను ప్రారంభించారని, ఎన్నో ఏళ్ల తర్వాత పేదలకు ఇళ్లు అందుతున్న రోజు వచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక 18 కోట్లు మంజూరు చేసి అన్ని వసతులను కల్పించడంతో మార్చి 31లోపు 976 ఇళ్లను అందించగలమని అన్నారు. మంత్రి టీజీ భరత్ అవ్వడం ప్రాంతానికి అదృష్టమని, ఓర్వకల్లు మండలంలో పరిశ్రమలు రావడంతో 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. 20 లక్షల టార్గెట్ కాకుండా 50 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వాలనే దిశగా మూడు ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. విదేశాల నుంచి కోట్ల పెట్టుబడులు తెస్తూ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తున్న టీజీ భరత్‌ను అభినందించారు.

ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ.. పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని, గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 92 వేల ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు. టిడ్కోలో అన్ని వసతులతో పేదలకు అనువైన గృహాలు నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు.

కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న టిడ్కో గృహాలను ఈ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. గత ప్రభుత్వం వీటిని నాశనం చేసినప్పటికీ, మంత్రి టీజీ భరత్ అహర్నిశలు కృషి చేయడంతో మంత్రి నారాయణతో మాట్లాడి రూ.6 కోట్లు, తరువాత అవసరమైన మొత్తాన్ని కూడా మంజూరు చేయించారని చెప్పారు. జిల్లాకు పరిశ్రమలు భారీగా వస్తుండటం, నగరంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి విస్తరణలు వేగంగా సాగుతుండటం ప్రాంత అభివృద్ధికి పెద్ద

## వనపర్తి జిల్లా కేంద్రంలో పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శరత్ కుమార్ కుమార్తె బర్త్ డే వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ నిర్వహించి చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఖిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందినా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ ఆహ్వాన మేరకు నూతన గృహప్రవేశం జరిగిన సందర్భంలో వారి యొక్క కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి వెంటనందిమల్ల అశోక్, మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య, మాజీ సర్పంచులు మన్యం గౌడ్, వెంకటరమణ, సురేందర్, తిరుమలేష్, మాజీ ఎంపిటిసి బెస్త గోపాల్, రాఘవేందర్ రెడ్డి, చిట్యాల రాము, బుచ్చిబాబు గౌడ్, గొడుగు సత్యం, చిన్న ఆంజనేయులు గౌడ్,భూమయ్య, బండారు కృష్ణయ్య, రవీందర్ రెడ్డి, పెద్ద ఆంజనేయులు గౌడ్ నరేందర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## అనాధాశ్రమంలో పెళ్లి. హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే.


**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమం లో ఆదివారం నిర్వహించిన వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.2004 సంవత్సరం అనాధగా ఆశ్రమంలో చేరిన మాధవి పెరిగి పెద్దదయింది ఈ క్రమంలో ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మాయికి జటప్రోలు గోపులాపురం గ్రామానికి చెందిన సందీప్ రెడ్డి తో వివాహం నిర్వహించారు.ఆదివారం అనాధాశ్రమం లో నిర్వహించిన ఈ వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనాధలను చేరదీసి వారి బాగోగులు చూసుకుంటూ భవిష్యత్తు బాగును కోరి వివాహం జరిపిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి దంపతులను ఎమ్మెల్యే అభినందించారుకార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బేతంచర్ల మండలంలో కిటకిటలాడుతున్న శైవ క్షేత్రాలు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




బేతంచర్ల మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటికీలాడుతున్నాయి. కార్తిక మాసంలోని చివరి సోమవారం కావడంతో మండలంలో ఉన్న శివాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. బేతంచర్ల మండలంలోని హెచ్. కొట్టాల గ్రామ శివార్లలో అతి ప్రాచీనమైన శివాలయాలలో ఒకటైన ముచ్చట్ల మల్లికార్జున స్వామి దేవస్థానం నందు భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్తిక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని కల్పించారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**28 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్, తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదు దారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ 149 దరఖాస్తుల స్వీకరణ**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 149 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ 43, హౌసింగ్ శాఖకు 35, డీఆర్డీఏకు12,ఎస్డీసీకి11 విద్య శాఖ,సంక్షేమ అధికారికి 7 చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, ఉపాధి కల్పన కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారి, నీటి పారుదల శాఖకు 4చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారి కి 3,లీడ్ బ్యాంక్ మేనేజర్, సెస్ కార్యాలయానికి రెండు చొప్పున, డీసీఎస్ఓ, మైనింగ్ శాఖ, మైనార్టీ సంక్షేమ అధికారి ఈఈ పీఆర్, ఆర్టీసీ సిరిసిల్ల, ఎంపీడీఓ కోనరావుపేట, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే మా లక్ష్యం ప్రజావాణిలో ప్రజలతో నేరుగా సంభాషించిన జిల్లా ఎస్పీ:రావుల గిరిధర్, ఐపీఎస్.,

పోలీసుల స్పందనతో ప్రజావాణిలో సమస్యలకు పరిష్కారం :సోమవారం ప్రజావాణిలో 10ఫిర్యాదుల స్వీకరణ

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి నవంబర్ -17: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 10మంది పిర్యాదు దారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదుల్లో 01 - భూతగాదాల ఫిర్యాదులు06 భార్యభర్తల పిర్యాదులు03 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# లెప్రసి సర్వే తనిఖీ : ప్రోగ్రాం అధికారి - జగదీష్ చంద్ర రెడ్డి :





**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

సిరివెళ్ల మండల పరిధిలోసోమవారం నాడు స్థానిక ఆసుపత్రి పరిధిలోని ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటింటి లెప్రసీ సర్వేను ప్రోగ్రాం అధికారి జగదీష్ చంద్ర రెడ్డి పరిశీలించారు. ప్రతి ఆశ మరియు మేల్ వాలంటీర్లు తప్పనిసరిగా ఉదయం 7గంటల నుండి 9 గంటల వరకు సర్వేలో పాల్గొనవలెనని తెలిపారు. అలాగే ప్రతి ఆశ ఒకటి, రెండు సస్పెక్టెడ్ కేసులను గుర్తించవలెనని తెలిపారు.ప్రతి టీమ్ ఇంటింటికి వెళ్లినప్పుడు చర్మం మీద ఉన్న మచ్చలను గుర్తించ వలెనని అలాగే ఇంటి గోడ మీద మార్కింగ్ చేయవలె నని తెలిపారు.గుర్తించిన సస్పెక్టెడ్ లెప్రసీ కేసులను పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ దగ్గరికి కన్ఫర్మేషన్ కొరకు పంపించవలెనని తెలిపారు. తప్పకుండా అనుమానిత కేసులను గుర్తించే విధంగా సర్వే నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ముకేశ్ డాక్టర్ ఆంజనేయులు మరియు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, సమస్యలు స్వీకరించి వాటిని పరిష్కరించే లక్ష్యంతో

పోలీస్ కమీషనర్ తో ఫోన్-ఇన్ కార్యక్రమం వారంలో ఒకరోజు నిర్వహించడం జరుగుతుంది.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజలు తమ పరిసరాలలో గమనించిన నేర కార్యకలాపాలు, మరియు ప్రజా సమస్యలు వంటి ముఖ్యమైన అంశాల గురించి నేరుగా కమిషనర్ తో మాట్లాడవచ్చు.ఈ కార్యక్రమం ప్రతి శనివారం ఉదయం 11.00 నుండి 12.00 గంటల వరకు చరవాణి నెంబర్ 8712667100, 8712667306, 8712667371 కు ఫోన్ చేసి వివరించవచ్చు.

ప్రజలు, పోలీసుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ వేదిక ఉపయోగపడుతుంది. పౌరులు నిర్భయంగా తమ సమస్యలను పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరడమైనది. అందిన ప్రతి ఫిర్యాదును గోప్యంగా ఉంచి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడుతుంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నేర రహిత సమాజం కోసం పౌరులందరూ సహకరించాలని కోరడమైనది.ఎస్.ఎం. విజయ్ కుమార్ అన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన.శిరివెళ్ళ విద్యార్థులు.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజ.శిరివెళ్ళ :-రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజ అన్నారు. స్కూల్ లైఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్బాల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరివెళ్ళకు చెందిన విద్యార్థిని ,విద్యార్థులు అండర్ 17 విభాగంలో పదవ తరగతి విద్యార్థులు నవనీత ఎనిమిదో తరగతి విద్యార్థి మహబూబ్ బాషా అండర్ 14 విభాగంలో నాజియా వెస్ట్ గోదావరి కడప జిల్లా పులివెందులలో విభాగంలో నాజియా ఈనెల 21 వ తేదీ నుండి 23వ తేదీ వరకు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు షైక్షావలితెలియజేశారు.



# బండలాగుడు పోటీలను ప్రారంభించిన బీసీ రాజారెడ్డి...

**కొలిమిగుండ్ల నవంబర్ 17(ఉదయం న్యూస్):**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం లోని పసుపల గ్రామ సమీపంలో ఉన్న గుండం మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తీకమాస కడప సోమవారం ఉత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బీసీ రాజారెడ్డి గుండం మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలను బీసీ రాజారెడ్డి ప్రారంభించారు. పోటీలను ఎక్కించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# ప్రజావాణి కి 288 దరఖాస్తులు!

## కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ

ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు.

# గంగుల తిమ్మారెడ్డి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**




ప్రిన్సిపల్ డాక్టర్ జి ఇంద్రావతి: శిరివెళ్ళ :- స్థానిక-మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల గంగుల తిమ్మారెడ్డి కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీలో చేరుటకు స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. ఇంద్రావతి తెలిపారు. ఈనెల 17-వి ఏ -తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుగుతాయని కావున బి ఏ, బీఎస్సీ, బీకాంలలో కంప్యూటర్, జువాలజీ, హిస్టరీ, కెమిస్ట్రీ కోర్సులు ఉన్నాయని , ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోనూటకు కళాశాలకు తమ సర్టిఫికెట్లు అన్నిటితో పాటు కళాశాల ఫీజు చెల్లించి పైన తెలిపిన కోర్సులలో చేరవచ్చునని చేరిన వారు మరుసటి రోజే నుండి కళాశాలకు హాజరు కావచ్చునని ప్రిన్సిపల్ తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముక్కెళ్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధం కావడంతో వాటిని అడ్డుకునేందుకు వైఎస్ఆర్సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం సాయంత్రం 4.00 గంటలకు ముక్కెళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న రచ్చబండ,కోటి సంతకాల కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి వస్తున్నట్లు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్, మండల అధ్యక్షుడు అట్లా గోపాల్ రెడ్డిలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ శ్రేణులు నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వారు తెలియజేశారు. కావున మండలంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.

# అడ్డదిడ్డంగా కల్వర్టు నిర్మాణం పనులు. రాకపోకలకు ఇబ్బందులు.



**ఉదయం న్యూస్ రుద్రవరం**

రుద్రవరం మండలంలోని ఆర్ కొత్తూరు గ్రామ సమీపంలో కల్వర్టు నిర్మాణం పనులు అడ్డదిడ్డంగా చేపట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కల్వర్టు నిర్మాణ సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణలో పనులు జరగాల్సి ఉంది. అయితే అధికారులు లేకపోయినా సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణం పనులను చేపట్టారు. కల్వర్టు నిర్మాణం పూర్తయిన వాహనాల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కల్వర్టు దగ్గర ఎత్తుతగ్గులు లేకుండా రోడ్డును సదను చేయాల్సి ఉంది. అయితే కాంట్రాక్టర్లు కల్వర్టు నిర్మాణ పనులు పూర్తిచేసి సదను చేయకుండా అలాగే వదిలి వేయడంతో మట్టి ఎత్తుగా ఉండడంతో వాహనాల కింద తగిలి కార్లు దెబ్బతింటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కల్వర్టు దగ్గర లెవెల్ చేసి వాహనాలు దెబ్బ తినకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

# గ్రామంలో కార్తీకమాసం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



కార్తీకమాసం కడ సోమవారం శ్రీ చాగలమ్మ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు........

నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో కార్తీకమాసం కడ సోమవారం సందర్భంగా శ్రీ చాగలమ్మ అమ్మవారి దేవస్థానంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు ఆధ్వర్యములో అమ్మవారికి ఆలయ పూజారులు పుల్లయ్య శర్మ , రవిశంకర్ శర్మ గార్లు విశేష పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యములో పూజ అనంతరం కార్తీక వనబోజనలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి సురేష్ , నీలి రాజేంద్ర , టిఎన్టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు , చాగలమర్రి మండల అధ్యక్షుడు అలాంసా గారి మౌలాలి , ఇమామ్ హుస్సేన్ , ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు , పాల్గొన్నారు.

# ఓట్ చోరికి వ్యతిరేకంగా గాంధీ భవన్ లో

తెలంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ముఖ్య అతిథిగా హాజరైన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్
ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను చిబ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్,రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ,ఇతర ముఖ్య నేతలు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ సభ్యులు.
సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి యూత్ కాంగ్రెస్ నివాళులు.
ఓట్ చోరికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ సభ్యుల నినాదాలు..
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.దేశ వ్యాప్తంగా ఓట్ చోరి ఏ విధంగా జరుగుతుందో రాహుల్ గాంధీ నిరూపించారు. ఎన్నికల కమిషన్ దానిని ఎందుకు చూపెట్టలేక పోయింది
బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక రకాలుగా ఓట్లు తొలగించి చోరికి పాల్పడుతోంది.
దేశ వ్యాప్తంగా ఓట్ చోరీ పై ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో దీర్ఘకాలిక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసిన వారసత్వం ఉన్న పార్టీగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలుపుతుంది.తెలంగాణ యూత్ కాంగ్రెస్ సైనికులుగా ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి శక్తివంతంగా పని చేయాలిదేశ వ్యాప్తంగా ఓట్ చోరి నిరసనలు ఉధృతం చేయాలిఇది మన బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ప్రజలకు అవగాహన కల్పించాలి.ప్రభుత్వ విధానాలు ఇంటింటికి తీసుకోపోవాలి
ఉప ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు అనేక రకాలుగా ఆరోపణలు చేసిన మన పై నమ్మకంతో గెలిపించారు. ప్రజల విశ్వాసాన్ని నమ్మకం తో గెలిచాంసౌదీ అరేబియా బస్సు ప్రమాదం లో 42 మంది మృతి చెందారు.. అందులో 16 మంది హైదరాబాద్ వారు ఉన్నారు.ముఖ్యమంత్రి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టింది.ఎన్నారై అడ్వైజరీ కమిటీ వినోద్ ఆ చర్యల్లో ఉంది.వారి మృతిపట్ల ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేస్తున్న వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

# యువతా రాజకీయాల్లోకి రావాలి!

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కండిలేనిపక్షంలో రాజకీయ కుటుంబ వారసత్వమే కొనసాగే ప్రమాదముంది.
సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందియువతకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు..సౌదీ అరేబియా బస్సు ఘోర ప్రమాదంపట్ల దిగ్భ్రాంతిసౌదీ ప్రభుత్వంతో కేంద్రం సంప్రదింపులు చేస్తోందని వెల్లడి.
ఆ కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా.
కరీంనగర్ లో వేలాది మందితో సర్దార్150 యూనిటీ మార్చ్ లో పాల్గొన్న కేంద్ర మంత్రి
వేలాది మంది యువత, విద్యార్థులతో కలిసి పాదయాత్ర చేస్తున్న బండి సంజయ్.
సర్దార్ వల్లభాయి పటేల్ ఆశయాలను నెరవేర్చేందుకు నేటి యువత రాజకీయాల్లోకి రావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి పీడించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు. వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.
ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150 జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఈరోజు కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల నుండి నిర్వహించిన పాదయాత్రలో బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు, యువత హాజరై సంజయ్ తోపాటు నడిచారు. వారందరితో కలిసి పాదయాత్ర చేస్తూ బండి సంజయ్ ముందుకు సాగారు. అంతకుముందు పాదయాత్ర ఆరంభంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే: భారత దేశ ఐక్యత కోసం తన జీవిత సర్వస్వాన్ని ధారపోసిన మహనీయుడు, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయిపటేల్. దేశంలోని 560 సంస్థానాలను ఒకే జెండా కిందకు తీసుకొచ్చి భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడు. పటేల్ లేకపోతే తెలంగాణకు విముక్తి కలిగేది కాదు. తెలంగాణను పాకిస్తాన్ లో కలపాలని లేదా ముస్లిం దేశంగా మార్చాలని ఆనాడు నిజాం రాజు కుట్రలు చేసిండు. ఒకవేళ తెలంగాణ భారత్ లో విలీనం కాకుండా మన పరిస్థితి ఎట్లుండేదో ఒక్క క్షణం ఆలోచించండి. మరో పాకిస్తాన్, మరో శ్రీలంక, మరో బంగ్లాదేశ్ లా మారి ఆకలి కేకలతో కల్లోల దేశంగా మారేది. ఇది ఆనాడే గ్రహించిన పటేల్ తెలంగాణకు స్వాతంత్ర్యం రాకుండా స్వతంత్ర్య రాజ్యంగా ఉంటే భారతమాత కడుపులో కేన్సర్ ఉన్నట్లేనని ప్రకటించి ఆపరేషన్ పోలో అంటే పోలీస్ యాక్షన్, పేరుతో నిజాం కుట్రలను భగ్నం చేసి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ పటేల్ మనందరికీ ఆరాధ్యుడు. దేశంలో ఆధునిక సివిల్ సర్వీసెస్ ఐఏఎస్, ఐపీఎస్ వ్యవస్థను స్థాపించడంలో పటేల్ కీలక పాత్ర పోషించారు. క్రమశిక్షణ, నిష్ఠ, ధైర్యం, పరిపాలనా దీక్షత ఆయనకున్న ప్రధాన లక్షణాలు.
అలాంటి మహనీయుడిని 150 జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకునేలా, ఆయన సిద్ధాంతాలను కొనసాగించాలనే మహత్తర ఆశయంతో ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్టోబర్ 31 నుండి నవంబర్ 25 వరకు సర్దార్150 ఐక్యతా మార్చ్, పేరిట అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి జిల్లాలో విద్యార్థులను, యువతతో కలిసి ఎంపీలు, కేంద్ర మంత్రులు పాదయాత్రలు చేస్తున్నారు.

# పత్తి పరేషాన్ సీసీఐ నిర్ణయాలు

కపాస్ కిసాన్ యాప్ తో రైతుల తిప్పలు..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




ధర తగ్గించడం, ఏడు క్వింటాళ్లే కొనుగోలు చేస్తామని సీసీఐ చెప్పడంతో రైతుల ఆందోళన
సోమవారం నుంచి బంద్‌కు పిలుపునిచ్చిన కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్.
ఇప్పటి వరకు యాదాద్రి జిల్లాలో 75 వేల క్వింటాళ్లే కొనుగోలు.నల్గొండ, యాదాద్రి: పత్తి కొనుగోళ్లలో సీసీఐ అమలు చేస్తున్న కఠిన, నిబంధనలపై కాటన్ మిల్లర్స్, అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేటి నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించింది.కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ విధానం, ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయడం, అన్ని కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించకుండా దశలవారీగా తెరవడం వల్ల రైతులతో పాటు జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మిల్లర్లు ఆరోపిస్తున్నారు.సీసీఐ స్పందన కరవు:ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు మహబూబ్‌నగర్ జోన్‌లో 38 సీసీఐ కేంద్రాలు ఉండగా, ఇప్పటికి 23 మాత్రమే ఓపెన్ చేశారు. నల్గొండ జిల్లాలోని 23 జిన్నింగ్ మిల్లులను గ్రూపులుగా విభజించి వాటిలో కొన్నింటిని తెరవడంతో పత్తిని అమ్మాలంటే రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. కేంద్రాల వద్ద స్లాట్ లభ్యత లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ మార్పులపై సీసీఐ స్పందించకపోవడంతో, రాష్ట్ర కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ నేటి నుంచి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.నవంబర్ 6 నుంచే బంద్ చేయాలని అనుకున్నా కేంద్ర మంత్రులు అందుబాటులో లేరన్న కారణంతో వాయిదా వేశారు. అయితే సమస్యల్లో మార్పు లేకపోవడంతో మళ్లీ కొనుగోళ్లు నిలిపివేయడమే మార్గమని మిల్లర్లు నిర్ణయించారు. అన్ని సీసీఐ కేంద్రాల వద్ద మూసివేత ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. సీసీఐ తీరును కేంద్ర ప్రభుత్వం వెంటనే మార్చకపోతే, పత్తి రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.
యాదాద్రి జిల్లాలో 1.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు.యాదాద్రి జిల్లా వ్యాప్తంగా 68 వేల మంది రైతులు 1.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. పత్తి మొక్కల నుంచి దూది తీయాల్సిన కీలక దశలో పంట దెబ్బతింది. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేసిన సీసీఐ, ఈసారి దానిని ఏడు క్వింటాళ్లకు తగ్గించింది. దీంతో మొత్తం దిగుబడి అంచనా 15.36 లక్షల క్వింటాళ్ల నుంచి 9.31 లక్షల క్వింటాళ్లకు పడిపోయింది. పైగా స్లాట్ బుకింగ్ విధానం, కొనుగోళ్లు ఆలస్యంగా ప్రారంభం కావడం, సీసీఐ ఏర్పాటు చేసిన 12 సెంటర్లలో ఇప్పటివరకు కేవలం 85 వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడం రైతులను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టాయి.ఈ అవకాశాన్ని దళారులు వాడుకుని, మద్దతు ధర రూ. 8100 ఉండగా రూ. 6000కే క్వింటాల్ కొనుగోళ్లు ప్రారంభించడంతో కొందరు రైతులు విధిలేక అమ్మకాలు చేశారు. సీసీఐ తీసుకుంటున్న నిర్ణయాలు, మిల్లర్ల కొనుగోలు నిలిపివేత రెండూ కలిపి పత్తి రైతులను మరింత నష్టాలకు గురిచేస్తున్నాయి. సాగులో భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు ఇప్పుడు తక్కువ రేట్లకే పత్తి అమ్ముకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారని, కేంద్రం వెంటనే జోక్యం చేసుకుని సీసీఐ విధానాన్ని సవరించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# ఆర్టీసీ డ్రైవర్ సుబ్బారెడ్డి అక్రమ సస్పెన్షన్ నిరసనగా కార్మికుల ఎర్ర బ్యాడ్జీలతో నిరసన

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



,బద్వేల్ డిపో డ్రైవర్ సుబ్బారెడ్డి అక్రమ సస్పెన్షన్ వెంటనే రద్దు చేయాలని కోరుతూ 12 వ రోజు ఉద్యోగులందరూ ఎర్ర బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు.ఇప్పటికైనా డిప్యూటీవో త్వరితగతిన విచారణ జరిపి సుబ్బిరెడ్డిని తిరిగి బద్వేల్ డిపో లో ఉద్యోగము చేయునట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ప్రభుత్వం ఆగస్టులో 15 నుండి అమలు చేస్తున్న స్రీ శక్తి పథకం విజయవంతం గా నడపడంలో ప్రముఖ భూమిక పోషిస్తున్న డ్రైవర్,కండక్టర్,మెకానిక్స్ అక్రమ సస్పెన్షన్,అక్రమ డిబేట్స్, ఛార్జి షీట్స్ రద్దు పరచాలని కోరారు. పోలీస్ వారు
ఎఫ్ ఐ ఆర్ ఆపోజిట్ వాహన డ్రైవర్ పై నమోదు చేసినారు.మరియు మద్యము సేవించి ఆటో నడిపి నడిపినట్లు పరీక్ష చేయగా 206 %ఎస్త్ర% వచ్చినట్లు రిపోర్ట్ ఇచ్చినారు.ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా సూపర్ లగ్జరీ బస్సులో 36 మంది ప్రయాణికులు ఎక్కువలసి ఉండవలసి ఉండగా 70 మంది ప్రయాణికులు ఎక్కించుకొని జాగ్రత్తగా మ్యాడ్రైవర్ నడుపుచున్నప్పటికీ ట్రాఫిక్ నియమనిబంధనలు ఉల్లంఘించి ఈ ప్రమాదానికి కారకులు అయ్యింది ఆటో డ్రైవర్.కాబట్టి ఇప్పటికైనా ఇటు ప్రభుత్వము కానీ , ఆర్టీసీ అధికారులు కానీ కలుగచేసుకొని మాకు న్యాయము చేయమని కోరారు.18.11.2025 వ తేదీ నుంచి డి పి టి ఓ కడవ వారి ఆఫీసు ముందు రీజియన్ వ్యాప్తంగా నిరవధిక రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం సురా జనార్ధన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగినది ఈ సమావేశము నందు డిపో సెక్రటరీ చంద్రయ్య సీనియర్ నాయకులు
కేవీ రమణ ఎమ్మెస్ రాయుడు .రాయుడు సీనియర్ నాయకులు సిసిఎస్ డెలిగేట్.మల్లికార్జున , వై ప్రసాద్ ఆర్ బాబు .బాల డ్రైవర్ మన్యం అబ్రహాం హనీఫ్ కమల్ ఎస్ కే భాష గ్యారేజ్ నందు అడిషనల్ సెక్రెటరీ శ్రీధర్, శాలీష, శ్రీనివాసులు బాదుల్లా నరసింహులు భారీ సంఖ్యలో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# 19న కడప జిల్లాకు సీఎం చంద్రబాబు..?

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



సీఎం చంద్రబాబు ఈనెల 19న కడప జిల్లాకు వస్తారని సమాచారం. కమలాపురం నియోజకవర్గ పరిధిలోని పెండ్లిమర్రి మండలంలో ఆయన రైతులతో సమావేశమవుతారు. పీఎం కిసాన్ నిధుల విడుదల తర్వాత క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలిస్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నేడు లేదా రేపు అధికారికంగా షెడ్యూల్ రానుంది.

# వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి మరియు జిల్లా మెడికల్ కాలేజీకి డాక్టర్ బాలకృష్ణయ్య పేరు పెట్టాలి



బాలకృష్ణ కుమార్తె శ్రీమతిఉదయశ్రీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి.

**ఉదయం న్యూస్ వనపర్తి**

డాక్టర్ బాలకృష్ణయ్య శత జయంతి సందర్భంగా డాక్టర్ బాలకృష్ణయ్య కుమార్తె శ్రీమతి ఉదయశ్రీ వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ బాలకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి బాలకృష్ణ నిరుపేదలకు 50 సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉండి ఎంతో మంది నిరుపేదల ఆరోగ్యాలను కాపాడి వారి బాగోగులను చూసి వారి సమస్యలు తెలుసుకుని నిరంతరం ప్రజల కోసం నిస్వార్థం కాపాడుకోవడం వ్యక్తి రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు వనపర్తి తీసుకుని వచ్చినటువంటి మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బాలకృష్ణయ్య బాలకృష్ణయ్య పేరు మీద జిల్లా ప్రభుత్వ వైద్యశాల కు మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ బాల కృష్ణయ్య మెడికల్ కాలేజీ గా నామకరణం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి మరియు నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి కి వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్లకు శ్రీమతి ఉదయశ్రీ విజ్ఞప్తి చేశారు పత్రికా ముఖంగా.

# UPSC ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి నిరుద్యోగ యువత కోసం %UPSC% సివిల్ సర్వీస్ రాయాలనుకునే వారికోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను అందిస్తుందని బేతంచర్ల ఎం.పీ.డీ.వో ఫజల్ రహమాన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మొత్తంగా 340 సీట్లు ఉంటాయని విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం లో శిక్షణ నిర్వహించబడుతుందని స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా సీటును నిర్ణయిస్తారని, స్క్రీనింగ్ టెస్ట్ దరఖాస్తు చేసుకోవడానికి 13-11-2025 ప్రారంభమై 26-11-2025 న ముగుస్తుందని 27-11-2025 వ తేదీన హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చుని స్క్రీనింగ్ టెస్ట్ 30-11-2025 వ తేదీన ఉంటుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు.

# వ్యవసాయ సహకార సంఘం లో రైతులకు యూరియా బస్తాలు పంపిణీ

**గోనెగండ్ల ఉదయం న్యూస్ :-**



ఎమ్మిగనూరు ఎమ్మెల్యే, పి ఏ సి మెంబర్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌరవనీయులు శ్రీ బివి జయనాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు సోమవారం నాడు గోనెగండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు సొసైటీ అధ్యక్షులు ఎన్వీ రామాంజినేయులు, మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు,బేతల బడేసాబ్, టౌన్ అధ్యక్షులు మహేళ రహమతుల్లా, పూజారి చంద్రశేఖర్ ల ఆధ్వర్యంలో యూరియా బస్తాలను రైతులకు పంపిణీ చేయండి జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు ఎన్వీ రామాంజినేయులు మాట్లాడుతూ యూరియ అవసరం ఉన్న రైతులు పొలం పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకువచ్చి యూరియాను తీసుకెళ్లాలని రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు ప్రయత్నిస్తుందని రైతుల కోసం సబ్సిడీ విత్తనాలు, మందులు, రుణాలు,వ్యవసాయ యంత్రాలను సబ్సిడీ కింద ఇస్తుందని రైతులందరూ వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమం లో పి ఏ సి ఎస్ సి ఈ ఓ చంద్ర శేఖర్, టిడిపి నాయకులు డీలర్ ఫకృద్దీన్, టమాట ఊసేన్, బాబు నాయుడు, గాజులదిన్నె చంద్ర, సందీప్ నాయుడు, లక్ష్మి నారాయణ మరియు రైతులు, పి ఏ సి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేల బెలుము మల్లేశ్వర స్వామి ఉత్సవాలు... పాల్గొన్న మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి...

**కొలిమిగుండ్ల నవంబర్ 17(ఉదయం న్యూస్):**




కొలిమిగుండ్ల మండలంలోని బందార్లపల్లె గ్రామ సమీపంలో ఉన్న నేల బెలుము మల్లేశ్వర స్వామి ఉత్సవాలను కార్తీక మాస కడ సోమవారం రోజున ఆలయ కమిటీ సభ్యులు భక్తులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, అంకిరెడ్డి పల్లె నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్. లక్ష్మీరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, ఇటిక్యాల బాలిరెడ్డి, ఇటిక్యాల తోట పరమేశ్వర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి ఇంకా ఆయా గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నం వడ్డించారు. మల్లేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొలిమిగుండ్ల సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గొంగటి హుస్సేన్ రెడ్డి, జి.నారాయణరెడ్డి, అంబటి వివేక్ రెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, నంద్యాల ప్రసాద్, తుమ్మలపెంట తోట అమర్నాథ్ రెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, గూలి నాగేశ్వర్ రెడ్డి, లోకేపల్లి మధు ప్రసాద్ రెడ్డి, నిమ్మకాయల దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న ఎమ్మెల్యే.తల్లిదండ్రుల జ్ఞాపకార్థం

**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేసిన అన్నదాశ్రమ నిర్వాహకులు.వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు.చిట్యాల చేయూత అనాధాశ్రమానికి తమ తల్లిదండ్రులు కీర్తిశేషులు సాయి రెడ్డి, వెంకటమ్మ జ్ఞాపకార్థం రూ 6 లక్షల విలువ గల వాహనాన్ని అందించారు.కన్నతల్లిదండ్రులను సరిగా చూసుకొని ఈరోజుల్లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆశ్రమానికి వాహనాన్ని అందించి ఎమ్మెల్యే తన గొప్ప మనసును చాటుకున్నారని చేయూత అనాధాశ్రమ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి వాపోయారుచేయూత అనాధాశ్రమం నుంచి గ్రామాలలోని అనాధ వృద్ధులకు భోజనాన్ని అందించేందుకు
ఈ వాహనాన్ని ఉపయోగించినట్లు నిర్వాహకుడు శ్రీనివాసరెడ్డి తెలిపారుమానవత్వం గల ఇలాంటి గొప్ప నాయకులు కలకాలం ప్రజాసేవలోనే ఉండాలని వారు ఆకాంక్షించారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మైనార్టీ నాయకులు రహీం, చిన్నమందడి మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, అంకుర్ వెంకటరెడ్డి, ఆర్యభవన్ శ్రీనివాస్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, లక్కాకుల సతీష్, సంస్థ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ

# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?











స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.

హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి. ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.


# జుట్టు పొడిబారిందా..











శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.

గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.

మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే











మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.

హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.

మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# క్రిస్మస్‌కి ఈ స్వీట్స్ చేస్తే ఇంటిల్లిపాది ఎంజాయ్ చేస్తారు..



క్రిస్మస్ వేడుకలకి నెల రోజుల ముందు స్వీట్స్ చేసుకుంటారు. క్రిస్మస్ కోసం ఇంట్లో ఎన్నో స్వీట్స్ తయారు చేస్తారు. మరికొందరు బయటి నుంచి తెచ్చుకుంటున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి కేక్స్‌ని ఇష్టంగా తింటారు. మరి అలాంటి కేక్స్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. వీటిని ఎక్కువగా కేరళలో చేస్తారు. అయితే, మన దగ్గర కూడా వీటిని చాలా మంది ఇష్టంగా చేసుకుని తింటారు. పిండి, చక్కెర, గుడ్లు, కొబ్బరిపాలతో తయారు చేసి నూనెలో డీప్ ఫ్రై చేస్తారు. ఇవి చూడ్డానికి పూరేకుల్లా ఉంటాయి. కాబట్టి, వీటికి ఈ పేరు వచ్చింది.





కజ్జికాయలు.. చూడగానే చాలా మందికి నోరూరుతుంటుంది. ఇవి కూడా క్రిస్మస్ స్వీట్స్‌ల్లో ఒకటి. వీటిని చక్కగా కొబ్బరి, జీడిపప్పు, సెమోలినా, ఎండుద్రాక్షలతో చేస్తారు. బయట క్రిస్పీగా లోపల టేస్టీగా భలే ఉంటాయి. వీటిని హ్యాపీగా తినొచ్చు. వీటిని కర్ణాటక కుస్వార్, గోవాలోని కన్సోడాల్లో ఎక్కువగా చేసుకుని తింటారు.




గవ్వలు.. వీటిని కూడా మంది చేస్తారు. చక్కని స్నాక్స్ అని చెప్పొచ్చు. ఇవి పిల్లలు ఎక్కువగా తింటారు. పిండిని ముద్దని సముద్రపు గవ్వల్లా వీటిని చేసి పాకంలో వేస్తారు. వీటితో కావాలంటే కారం గవ్వలు కూడా చేయొచ్చు. వీటిని ఎక్కువగా గోవా, మహారాష్ట్రలో చేస్తారు.



ప్లమ్ కేక్.. క్రిస్మస్ కేక్స్ అనగానే ప్లమ్ కేక్ చాలా స్పెషల్. ఇది డ్రై ఫ్రూట్స్, నట్స్‌ని ఆల్కహాల్‌లో నానబెట్టిన దానిలో పిండి కలిపి చేస్తారు. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. లేదా బేకరీల్లో నుంచి తెచ్చుకుని చేయొచ్చు.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..













మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌నే అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..

చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.

నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.

# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..











మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది.

మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.

మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి..

దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.





# మేడారానికి రైలు మార్గం..

తెలంగాణ: మేడారానికి రైలు మార్గం వేయాలని.. అది కూడా మణుగూరు నుంచి వేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. 15 ఏళ్ల నుంచి ఈ ప్రతిపాదన ఉందని.. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి నిర్ణయం తీసుకోవాలని ఈటెల కోరారు. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. విజయవాడ, ఖమ్మం, కొత్తగూడం నుంచి వచ్చే వారికి ప్రయాణ సమయం, ఖర్చులు తగ్గే అవకాశం ఉందంటున్నారు.

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర.. తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి గాంచింది. రెండేళ్లకు ఒకసారి జరిగే వన దేవతల జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పక్క రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. సుమారు కోటికి మందికి పైగా భక్తులు.. తల్లులను దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహిస్తారు. ఈ వేడుక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. ఈక్రమంలో తాజాగా పార్లమెంటు సమావేశంలో మేడారం జాతర గురించి కీలక అంశం చర్చకు వచ్చింది. మేడారానికి రైలు మార్గం మరోసారి తెర మీదకు వచ్చింది. ఆ వివరాలు..

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్.. మేడారానికి రైలు మార్గం వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఈ ప్రతిపాదన ఇప్పటిది కాదు.. గత 15 ఏళ్ల నుంచి సాగుతుంది. భద్రాద్రి జిల్లా మణుగూరు నుంచి తాడ్వాయి(మేడారం) మీదుగా రాఘవపురం వరకు కొత్త రైల్వే లైను వేయాలని ఈటల రాజేందర్ కోరారు. బుధవారం నాడు పార్లమెంట్‌లో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. అలానే మేడారాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.

మేడారానికి రైల్వే లైను ప్రతిపాదన గత 15 ఏళ్లుగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం గనుక దీనికి అనుమతిస్తే.. వరంగల్‌లో ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాల అభివృద్ధితో పాటుగా సింగరేణి నుంచి బొగ్గు, ఇతర అటవీ ఉత్పత్తులను రవాణా చేయడం సులభం అవుతుంది. దీనితో పాటుగా వరంగల్, కాజీపేట రైలు మార్గాలు సైతం మణుగూరుకు కలిసే అవకాశం ఉంది. పైగా ఈ రైల్వే లైను ప్రతిపాదన ఆమోదం పొందితే మణుగూరు నుంచి తాడ్వాయి వరకు ఇకో టూరిజం అభివృద్ధికి బాటలు పరిచినట్లు అవుతుంది. ఈ రైల్వే లైను అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుంచి మేడారం జాతరకు వచ్చే భక్తులకు సమయం, ఖర్చులు తగ్గుతాయి. ఖమ్మం, కొత్తగూడెం, విజయవాడ నుంచి జాతరకు వచ్చే భక్తులు వరంగల్ నుంచి కాకుండా.. డైరెక్ట్‌గా మణగూరు నుంచి మేడారం వేళ్లే అవకాశం లభిస్తుంది. ఈ రైల్వే లైను కోసం కేంద్రం సర్వే జరపగా.. మూడు మార్గాలను ప్రతిపాదించారు. దీనిలో ఏదో ఒకదానికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశం ఉందంటున్నారు. ఈ రైల్వే లైన్‌కున్న ప్రధాన అడ్డంకి ఏదంటే.. అటవీ శాఖ నుంచి భూములు సేకరించడమే అంటున్నారు అధికారులు.

# నగరంలో నిషేధం..!

హైదరాబాద్: హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్ఠంగా అమలు చేస్తే ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్ఠంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది. దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్ఠంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.

గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు. అయితే ముందుగా జీహెచ్ఎంసీ పరిధిలో.. ప్లాస్టిక్ బ్యాన్‌ను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చట్టంలో మార్పులు చేయనున్నారు. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు ఈ ప్లాస్టిక్ వినియోగ నిషేధం నుండి మినహాయింపులు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎగుమతి కోసం ప్రత్యేక ప్లాస్టిక్ క్యారీబ్యాగ్స్ తయారు చేసేవారికి, పాలు, పాల ఉత్పత్తుల ప్యాకింగ్ కోసం వాడేది, సీల్డు చేసిన వస్తువుల ప్యాకేజీలు, నర్సరీల వంటి అవసరాలకు ప్లాస్టిక్ వినియోగాన్ని అనుమతించనున్నారు. హైదరాబాద్‌లో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి వస్తే నగరంలో చాలా సమస్యలు తగ్గుతాయని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ అభిప్రాయపడ్డారు. ప్రధానంగా నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గి.. వరద సమస్యలు చాలా వరకు తగ్గుతాయని అంటున్నారు. అలానే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మినహాయింపులు ఉంటాయని కమిషనర్ తెలిపారు.

# ఫ్యూచర్ సిటీలోకి గ్రామాలు.. విస్తరణ దిశగా అడుగులు..!

హైదరాబాద్: సమీపంలో ప్రతిపాదిత 'ఫ్యూచర్ సిటీ' విస్తరణపై చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం, కందుకూరు మండలాల విలీనంపై ఎమ్మెల్యేలు మంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ ఒక ఆధునిక, సుస్థిర పట్టణ ప్రణాళిక అని, ఇది ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. ఫార్మాసిటీ భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని... త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీటిపై తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు సమీపంలో ప్రణాళిక చేస్తున్న 'ఫ్యూచర్ సిటీ' పరిధిని విస్తరించే దిశగా కీలక చర్చలు జరుగుతున్నాయి. మహేశ్వరం మండలంతో పాటు కందుకూరు మండలంలోని మిగిలిన గ్రామాలను ఈ భారీ ప్రాజెక్టులో విలీనం చేయాలని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్)లు మంత్రి శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. మంత్రిని ఆయన నివాసంలో కలిసిన ఈ బృందం.. ప్రతిపాదన వివరాలను సమర్పించింది. దీనిపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుది నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

ఫ్యూచర్ సిటీ ప్రణాళిక..

హైదరాబాద్ 'ఫ్యూచర్ సిటీ' అనేది కేవలం ఒక గృహనిర్మాణ ప్రాజెక్టు కాదు.. ఇది భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన ఒక ఆధునిక, సుస్థిర పట్టణ అభివృద్ధి ప్రణాళిక. ఇందులో అధునాతన మౌలిక సదుపాయాలు, వాణిజ్య సముదాయాలు, విద్యా సంస్థలు, వైద్య సేవలు, పారిశ్రామిక జోన్లు, పర్యావరణ అనుకూల వాతావరణం వంటివి ఉంటాయి. ఈ ప్రాజెక్టు నగరం ఆర్థిక వృద్ధికి, ఉపాధి కల్పనకు గణనీయంగా దోహదపడుతుంది.

ప్రస్తుతం ఈ ఫ్యూచర్ సిటీ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదిస్తున్నారు. మహేశ్వరం, కందుకూరులోని గ్రామాలు హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు కు సమీపంలో ఉండటం.. విశాలమైన భూమి లభ్యత, భవిష్యత్తులో నగర విస్తరణకు అవకాశం ఉండటం వంటివి ఈ ప్రతిపాదనకు ప్రధాన



కారణాలు. ఈ విలీనం జరిగితే, హైదరాబాద్ పరిసర ప్రాంతాల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుంది. కొత్త వ్యాపారాలు, పరిశ్రమలు ఆకర్షించబడతాయి, తద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

ఫార్మాసిటీ భూముల సమస్యలు..

మరోవైపు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ, దానితో ముడిపడిన సమస్యలు కూడా ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవ కలు, కోర్టు కేసులు, ఇతర తప్పిదాలకు పరిష్కార మార్గం చూపేందుకు రెండు, మూడు రోజుల్లో అత్యున్నత సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కేఎల్ఆర్ వెల్లడించారు. భూములు సేకరించి రైతులకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చక పోవడం తోనే కోర్టు కేసులు, ప్లాట్ల వివాదాలు తలెత్తాయని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లానని కేఎల్ఆర్ తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడం, రైతులకు న్యాయం చేయడం ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం. ఫార్మాసిటీ వివాదాలు పరిష్కారమైతే, ఫ్యూచర్ సిటీ, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు మరింత స్పష్టత లభిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోగానే, ఫ్యూచర్ సిటీ పనులు వేగంగా చేపడతామని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. ఈ రకంగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంత భవిష్యత్ అభివృద్ధి దిశగా కీలక అడుగులు పడుతున్నాయనే చెప్పుకోవచ్చు.

## మందుబాబులకు గుడ్‌న్యూస్..

# వచ్చే నెలలో నోటిఫికేషన్..!

తెలంగాణ: ప్రభుత్వం మైక్రోబ్రూవరీల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ బ్రూవరీలు ఇకపై అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం వంటి నగరాల్లోనూ మైక్రోబ్రూవరీల ఏర్పాటుకు అనుమతులు లభించనున్నాయి. త్వరలో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది. దీనివల్ల క్రాఫ్ట్‌బీర్ ప్రియులకు కొత్త రుచులు అందుబాటులోకి రావడంతో పాటు, ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా. మందుబాబులకు గుడ్‌న్యూస్. ప్రభుత్వం మైక్రోబ్రూవరీల విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు హైదరాబాద్‌కే పరిమితమైన ఈ బ్రూవరీలు ఇకపై రాష్ట్రంలోని అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు విస్తరించనున్నాయి. ఈ మేరకు నిబంధనల సవరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 2017 నుంచే వరంగల్ నుంచి దరఖాస్తులు వస్తుండటంతో.. ఇతర కార్పొరేషన్ల పరిధిలో మైక్రోబ్రూవరీలను అనుమతించాలని నిర్ణయించారు. ఆగస్టులో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశాలున్నాయి.

సాధారణంగా పెద్ద వాణిజ్య బ్రూవరీల



మాదిరిగా కాకుండా, మైక్రోబ్రూవరీలలో చిన్న స్థాయిలో బీరు ఉత్పత్తి అవుతుంది. ఇవి తరచుగా కొత్త, ప్రత్యేకమైన రుచులతో 'క్రాఫ్ట్ బీర్'లను తయారు చేస్తాయి. ఈ బీర్‌ను అదే ప్రాంగణంలో లేదా స్థానికంగా విక్రయిస్తారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని 18 మైక్రోబ్రూవరీలు యువతకు, క్రాఫ్ట్‌బీర్ ప్రియులకు ప్రధాన వినోద కేంద్రాలుగా మారాయి. పండుగలు, ప్రత్యేక సీజన్ల కోసం సీజనల్ బ్రూస్‌లను తయారు చేస్తారు. కొన్ని చోట్ల బీరు తయారీ ప్రక్రియను దగ్గరగా చూసే అవకాశం కల్పిస్తారు.

తెలంగాణలో బీర్ల అమ్మకాలు ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రల కంటే ఎక్కువగా ఉన్నాయి. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, మైక్రోబ్రూవరీల విస్తరణ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, బెంగళూరులలో అధిక సంఖ్యలో మైక్రోబ్రూవరీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో కూడా వాటి సంఖ్యను పెంచడంపై ఎక్సైజ్ శాఖ దృష్టి సారించింది. జీహెచ్ఎంసీ పరిధిని దాటి ఔటర్ రింగ్ రోడ్డు లోపల వరకు అనుమతి ఇవ్వడం ద్వారా మరిన్ని బ్రూవరీలకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది.

గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, ఇకపై వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం, ఖమ్మం వంటి మున్సిపల్ కార్పొరేషన్లలో కూడా మైక్రోబ్రూవరీలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు లభిస్తాయి. స్థానిక ఆసక్తిని బట్టి ఒక్కో కార్పొరేషన్‌లో ఒకటి కంటే ఎక్కువ బ్రూవరీలను ఏర్పాటు చేసుకోవచ్చు. త్వరలోనే ఈ విషయమై తుది నిర్ణయం తీసుకుని, కొత్త లైసెన్స్‌ల జారీకి మార్గదర్శకాలను రూపొందించే అవకాశం ఉంది. ఎక్సైజ్ శాఖ ఆగస్టులోనే దీనిపై నోటిఫికేషన్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నిర్ణయంతో మందుబాబులకు కావాల్సిన బీర్లు దొరకటంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా.

# మహిళలకు రూ.2,500..! పోస్టాఫీస్ ఎదుట మహిళలు..



వికారాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. మహాలక్ష్మి పథకంలో భాగంగా వీటిని మహిళలకు అందజేస్తారు. అయితే సర్పంచ్ ఎన్నికల కంటే ముందే మహిళల అకౌంట్లోకి డబ్బులు జమ అవుతాయనే ప్రచారం నడుస్తోంది. అయితే బ్యాంక్ అకౌంట్‌తో సంబంధం లేకుండా.. నేరుగా పోస్టాఫీస్ ఖాతాల్లో ఈ డబ్బులు జమ చేస్తారనే పుకార్లు రావడంతో వికారాబా ద్‌లో మహిళలకు పోస్టాఫీస్ ఎదుట బారులు తీరారు.

పోస్టాఫీస్ఎదుట క్యూ కట్టిన మహిళలు

వికారాబాద్ జిల్లాలోని పరిగిలో ఓ సంఘటన చోటు చేసుకుంది. ప్రభుత్వం నుండి మహిళలకు నెలకు రూ.2,500 లభిస్తుందని అందిన పుకార్లతో.. పెద్ద సంఖ్యలో మహిళలు పోస్ట్ ఆఫీస్ ముందు బారులు తీరారు. ఈ వార్త ఎక్కడి నుండి వచ్చిందో స్పష్టంగా తెలియకపోయినా.. ఒకరి నుండి ఒకరికి సమాచారం వ్యాపించడంతో వేలాది మంది మహిళలు పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు. ఇది అధికారులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది.

పుకారు గుట్టు రట్టు..

పోస్ట్ ఆఫీస్‌కు వచ్చిన మహిళల రద్దీని చూసి పోస్ట్ ఆఫీస్ మేనేజర్ ఆశ్చర్యపోయారు. తమకు అలాంటి ఎలాంటి సమాచారం అందలేదని.. అసలు ఈ విషయం మీకు ఎవరు చెప్పారని ఆయన మహిళలను ప్రశ్నించారు. దీనికి బదులుగా.. 'ఒకరి నుంచి మరొకరికి సమాచారం వచ్చిందని, అందుకే తాము వచ్చామని' మహిళలు సమాధానం ఇచ్చారు.

గతంలో కూడా ఇలాంటి ఘటనలు..

గతంలో వరంగల్ జిల్లాలో కూడా ఇలాంటిదే ఒక పుకారు వ్యాపించి, వందలాది మంది మహిళలు పోస్ట్ ఆఫీస్ వద్ద గుమిగూడారు. ప్రభుత్వం ఏదో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, దానికింద డబ్బులు పంపిణీ చేస్తున్నారని అప్పట్లో వార్తలు వ్యాపించాయి. చాలావరకు సోషల్ మీడియాలో.. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులలో ఇలాంటి సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. విశ్వసనీయత లేని సందేశాలు, షేర్‌లు, ఫార్వార్డ్‌లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి.

ప్రభుత్వ పథకాలపై అవగాహన లోపం..

ఈ సంఘటనలు ప్రజలలో.. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పథకాలపై సరైన అవగాహన లేకపోవడాన్ని స్పష్టం చేస్తాయి. ఏదైనా కొత్త పథకం వచ్చినప్పుడు, దాని అమలు ప్రక్రియ, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి వివరాలను ప్రభుత్వం పత్రికా ప్రకటనల ద్వారా.. అధికారిక వెబ్‌సైట్‌ల ద్వారా, మీడియా ద్వారా స్పష్టంగా తెలియజేస్తుంది. అయితే.. ఈ సమాచారం అందరికీ చేరకపోవడం, ప్రజలు అనధికారిక వర్గాల నుంచి వచ్చే సమాచారాన్ని సులభంగా నమ్మడం వంటివి ఇలాంటి గందరగోళాలకు దారితీస్తాయి. వీటిపై జాగ్రత్తగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.

# ఆ కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు..

తెలంగాణ: పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు ఇళ్లు మంజూరు చేయిస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయింపులో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరతానని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ప్రారంభించిన మంత్రి, ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతిటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలి విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం అవన్ని వివిధ దశల్లో ఉన్నాయి. ఇదిలా ఉంటే మంత్రి వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు.

జాతీయ వెట్టి చాకిరీ విముక్తి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో బుధవారం రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వివేక్ వెంకట స్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. అలానే వెట్టి చాకిరి,



అక్రమ రవాణా సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 8069 434343ను మంత్రి వివేక్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

అనంతరం మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు.. ప్రతి సంవత్సరం 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుంది. వీటిల్లో వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరతాను అని చెప్పుకొచ్చారు. అలానే కార్మికులు వారి ఇండ్ల జాబితా ఇస్తే, ఆయా జిల్లాల్లోని ఎమ్మెల్యేలతో మాట్లాడి వారందరికి ఇళ్లు వచ్చేలా చూస్తానని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వారికి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా చేస్తానని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే పని చేసుకునే ధైర్యం వస్తుందన్నారు.

అలానే వెట్టి చాకిరి సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి అభిప్రాయపడ్డారు. వెట్టి చాకిరి విముక్తి కార్మికులంతా ఒక సమావేశం ఏర్పాటు చేస్తే.. తాను సీఎంను ఆ సభకు ఆహ్వానిస్తానని చెప్పారు. వెట్టి చాకిరి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తేనే.. రెవెన్యూ సహా ఇతర శాఖల అధికారులకి దీనిపై అవగాహన వస్తుందని.. అప్పుడు వారు సమస్యలను త్వరగా పరిష్కరిస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఈ సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.

మన సమాజంలో కొన్ని దశాబ్దాల క్రితమే వెట్టి చాకిరిని నిషేధించినా.. ఇప్పటికీ కొనసాగడం అత్యంత దురదృష్టకరమన్నారు. ఇక నుంచి ఫిబ్రవరి 9న వెట్టి చాకిరి విముక్తి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఈసందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రకటించారు.

# 13 ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో పెళ్లి..

రంగారెడ్డి: జిల్లా నందిగామలో దారుణం చోటు చేసుకుంది. పేదరికం కారణంగా 13 ఏళ్ల బాలికకు ఆమె తల్లి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలనే ఆశతో ఆ బాలిక ధైర్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. పోలీసులు వెంటనే స్పందించి బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.

ఆటపాటలతో, అల్లరితో గడిచిపోవాల్సిన వయసు. పుస్తకాల ప్రపంచంలో విహరిస్తూ.. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనాల్సిన సమయం. కానీ పేదరికం ఆ పసి జీవితాన్ని నరక కూపంలోకి నెట్టేసింది. ఒక తల్లి తన పేదరికాన్ని గెలిపించుకోవాలని.. 13 ఏళ్ల కూతురి కలను చెరిపేసి 40 ఏళ్ల



వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలన్న బలమైన ఆకాంక్షే ఆ బాలికకు ధైర్యం ఇచ్చి తన జీవితాన్ని తనే మార్చుకునేలా చేసింది. తన జీవితంపై పెత్తనం చెలాయించేందుకు ప్రయత్నించిన వారందరినీ ఎదిరించి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. తల్లి బలవంతాన్ని, సమాజ కట్టుబాట్లను ధైర్యంగా ఎదిరించి తన చదువుకై పోరాటం చేసి నరకం నుంచి బయటపడింది.

రంగారెడ్డి జిల్లా నందిగామకు చెందిన ఒక మహిళకు భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించుకుంటోంది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల కారణంగా.. ఆమె తన 8వ తరగతి చదువుతున్న 13 ఏళ్ల కుమార్తెకు పెళ్లి చేయాలని నిశ్చయించుకుంది. ఈ క్రమంలో ఓ మధ్యవర్తి సాయంతో 40 ఏళ్ల వ్యక్తికి ఆస్తి ఉందని చెప్పి బాలికతో పెళ్లిని కుదిర్చారు. మే 28న బాలిక ఇష్టానికి వ్యతిరేకంగా ఓ దేవాలయంలో బలవంతంగా బాల్య వివాహం జరిపించారు.అయితే తనకు పెళ్లి ఇష్టం లేదని, చదువుకోవాలని ఉందని ఆ బాలిక తన మనసులో బాధను స్నేహితులకు చెప్పుకుంది. ధైర్యం చేసి తన పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించి మొత్తం విషయాన్ని వివరించింది.

బాలిక ఆవేదనను విన్న ప్రధానోపాధ్యాయుడు వెంటనే ఆమెను నందిగామ తహసీల్దార్ వద్దకు తీసుకెళ్లారు. తహసీల్దార్ సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. బాలిక ఫిర్యాదు ఆధారంగా.. పోలీసులు ఆమె తల్లి, బాలికను పెళ్లి చేసుకున్న చేవెళ్ల మండలం కందవాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్, పెళ్లి కుదిర్చిన మధ్యవర్తి, వివాహం జరిపిన పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం 2006 కింద కేసు నమోదు చేశారు. అనంతరం బాలికను రక్షించి రెస్క్యూ హోమ్‌కు తరలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాలికను పెళ్లి చేసుకున్న శ్రీనివాస్ గౌడ్‌పై స్థానికులు మండిపడుతున్నారు. కూతురి వయస్సున్న అమ్మాయిని ఎలా పెళ్లి చేసుకున్నాడని ఫైరవుతున్నాయి. అతడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం




# రివాల్వర్ రీటాగా వస్తోన్న కీర్తి సురేశ్

విభిన్న పాత్రలతో దూసుకుపోతున్న అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. ఈ సినిమాకు కె. చంద్రు దర్శకత్వం వహిస్తుండగా.. సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. కీర్తి సురేశ్ ఈ సినిమాలో 'రీటా' అనే సామాన్య మధ్యతరగతి యువతి పాత్రలో కనిపించనుంది. అనూహ్య పరిస్థితుల కారణంగా ఆమె తుపాకీ (రివాల్వర్) పట్టుకోవాల్సి వస్తుంది. ఆ తర్వాత ఆమె ఎలాంటి సాహసాలు, సవాళ్లు ఎదుర్కొంది అనేది ప్రధాన కథాంశం. ఇది కామెడీ అంశాలతో కూడిన పక్కా యాక్షన్ థ్రిల్లర్ చిత్రంగా రాబోతుంది.






# సంక్రాంతి రిలీజ్ కోటాలో అఖండ-2 ?

టాలీవుడ్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్‌లలో 'అఖండ 2' ఒకటి. నందమూరి బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అఖండ' బ్లాక్‌బస్టర్ విజయానంతరం వస్తున్న సీక్వెల్ కావడంతో అభిమానుల్లో ఉత్కంఠ పీక్స్‌కి చేరింది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంయుక్త మీనన్, ప్రగ్యా జైస్వాల్ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. బాలయ్య పవర్‌ఫుల్ లుక్, బోయపాటి స్టైల్ మాస్ ఎలివేషన్స్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. సినిమా షూటింగ్, డబ్బింగ్ పూర్తయ్యాయి. అయితే, విజువల్ ఎఫెక్ట్స్ పనులు ఇంకా వేగంగా సాగుతున్నాయి. మేకర్స్ ముందుగా ప్రకటించిన డిసెంబర్ 5 రిలీజ్ ఇప్పటికి అనుమానాస్పదంగా మారింది. రిలీజ్‌కి ఇంకా 20 రోజులు మాత్రమే ఉన్నప్పటికీ, ప్రమోషన్స్‌లో అంత వేగం కనిపించక పోవడంతో మూవీ విడుదలపై అనుమానాలు మొదలయ్యాయి. అంతేకాక ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, మేకర్స్ ఇప్పుడు సంక్రాంతి రిలీజ్ పై దృష్టి పెట్టారని వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది జనవరి 9న విడుదల కావాల్సిన రాజాసాబ్ సినిమా పనులు పూర్తి కావడం లేదని , దీంతో ఆ స్లాట్ ఖాళీ కావచ్చని టాక్ వినిపిస్తున్న నేపథ్యంలో ఆ తేదీకి అఖండ 2ను రిలీజ్ చేసేందుకు టీమ్ ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే, ఈసారి సంక్రాంతికి బాలయ్య ,చిరంజీవి బాక్సాఫీస్ క్లాష్ జరిగే అవకాశం ఉంది.






# నేడు రామోజీలో ఎస్ఎస్ఎంబీ29' మూవీ ఈవెంట్

పాస్ ఉంటేనే రావాలన్న దర్శకుడు రాజమౌళి

మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో భారీ యాక్షన్ అడ్వెంచర్ తెరకెక్కుతున్న 'ఎస్ఎస్ఎంబీ29' మూవీకి సంబంధించి శనివారం రామోజీ ఫల్మ్ సిటీలో భారీ ఈవెంట్ ప్లాన్ చేశారు. దీనికి ప్రత్యేకంగా పాస్‌లు కూడా విడుదల చేశారు. ఈ చిత్రాన్ని శ్రీదుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దర్శకుడు రాజమౌళి ఈ చిత్రానికి సంబంధించి ఏ సమాచారం లేకుండా పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా లుక్‌లతోపాటు సంచారి పాటను విడుదల చేసి సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తిస్తున్నారు. ఈ నెల 15న రామోజీ ఫిల్మ్ సిటీ ఈ చిత్రానికి సంబంధించి ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జియో హాట్‌స్టార్‌లో ఈ వేడుక స్ట్రీమింగ్ కానుంది. దీనికి సంబంధించిన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈవెంట్‌ను వీక్షించడానికి వచ్చే అభిమానులు, ప్రేక్షకుల కోసం చిత్ర బృందం ప్రత్యేకంగా పాస్‌లు సిద్ధం చేసింది. పాస్‌పోర్ట్ తరహాలో తీర్చిదిద్దిన ఈ పాస్‌లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మహేశ్‌కు సంబంధించి ఆయన పుట్టినరోజులు విడుదల చేసిన ప్రీలుక్‌లో ధరించిన త్రిశూలం బొమ్మతో ప్రింట్ చేసిన పాస్‌లో లోపల పేజీలో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్, రాజమౌళి ఫొటోలను, ఈవెంట్‌కు వచ్చేవారు పాటించాల్సిన సలహా, సూచనలు, రూట్ మ్యాప్ అందులో ఉంచారు. ప్రస్తుతం ఈ ఇన్విటేషన్ ప్రేక్షకుల్ని ఆకర్షిస్తోంది. అంతే కాదు ఈ కార్యక్రమానికి వచ్చే ప్రేక్షకులకు జాగ్రత్తలు చెబుతూ రాజమౌళి ఓ ప్రత్యేక వీడియో కూడా విడుదల చేశారు. ఆ ఈవెంట్‌కు పాసులు ఉన్న వారిని మాత్రమే అనుమతిస్తారని, పాస్ లేకుండా వచ్చి ఇంబ్బందులకు గురి కావొద్దని రాజమౌళి స్పష్టం చేశారు. ఈ ఇన్విటేషన్ చూసి రాజమౌళి ఆలోచనలు.. ప్లానింగ్ నెక్స్ట్ లెవల్ అంటూ, నీ ఇన్నోవేటివ్ థాట్స్ వర్త్ జక్కన్న వర్త్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.


# ఈ నెలాఖరులో స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న ప్రాజెక్ట్ 'స్పిరిట్' భారీ బ్జడెట్‌తో తెరకెక్కనుంది. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మూవీ నుంచి ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా అప్‌డేట్ అంటూ అనౌన్స్‌మెంట్‌ను వీడియోను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి దర్శకుడు సందీప్ రెడ్డి వంగ స్పందించాడు. ఈ సినిమా షూటింగ్‌ను నవంబర్ ఎండింగ్‌లో ప్రారంభించ బోతున్నట్లు సందీప్ రెడ్డి వెల్లడించాడు. నవంబర్ తర్వాత రెగ్యులర్ షూటింగ్ ఉండబోతుందని 2026లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నమని సందీప్ తెలిపాడు. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి ప్రభాస్ తండ్రి పాత్రలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను సందీప్ ఖండించాడు. ఇక ఈ చిత్రంలో యానిమల్ భామ తృప్తి డిమ్రి కథానాయికగా



# షారూఖ్ ఖాన్‌ను డైరెక్ట్ చేయనున్న బుచ్చిబాబు





'ఉప్పెన' సినిమాతో మంచి హిట్ అందుకున్న యువ దర్శకుడు బుచ్చిబాబు సానా ఇప్పుడు పెద్దితో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న 'పెద్ది' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీకి సంబంధించి విడుదలైన వీడియోలు సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. మూవీ హిట్ అనే అభిప్రాయానికి వచ్చేశారు ఫ్యాన్స్. ఇక 'పెద్ది' తరువాత బుచ్చిబాబు తన కెరీర్‌లో మరో భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా మైత్రి మూవీ మేకర్స్ తెలుగు మాత్రమే కాకుండా తమిళం, హిందీ భాషల్లోనూ సినిమాలు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే తమిళంలో గుడ్ బ్యాడ్ అగ్లీ, హిందీలో జాట్ సినిమాలు నిర్మించిన ఈ బ్యానర్, ఇప్పుడు బాలీవుడ్ లో సూపర్ క్రేజీ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందట.

ఇటీవలే మైత్రి మూవీ మేకర్స్ ప్రతినిధులు షారుఖ్ ఖాన్‌ను కలిసి ప్రాజెక్ట్ గురించి చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించడానికి దర్శకుడిగా బుచ్చిబాబును ఎంపిక చేసినట్టు సమాచారం. 'ఉప్పెన' నుంచి 'పెద్ది' వరకు తన పనితీరుతో ఆకట్టుకున్న బుచ్చిబాబు.. షారూఖ్ లాంటి స్టార్‌ని డైరెక్ట్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలలో చర్చనీయాంశం అయింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,